ANDHRA BHOOMI Phone: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

ఉదయం * * Regd A-309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111495

ఆంధ్రభూమి చందా రేట్లు

	నేరుగా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	33-00	38-00	40-00
అర సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

క్లాసిఫైడ్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి	1-60
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు ...	1-20
కంపెనీ, సెండర్లు, కోర్టు నోటీసులు సెం.మీ ...	2-40
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ. ...	1-60

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 6: సంచిక 291 ★ సికింద్రాబాద్ 26-7-1966 మంగళవారం ★ 6 పేజీలు: 8 పైసలు

పార్లమెంటు ఉభయ సభలలో ఎన్నడూ కనీవినీ ఎరగని గలభా

ఆరుగురు సభ్యుల సస్పెన్షన్‌కు దారితీసిన సంఘటనలు

వాయిదా తీర్మానాలు, అవిశ్వాస తీర్మానాలపై చర్చ విషయంలో పట్టుదలల వల్ల ఉద్రిక్త పరిస్థితి

న్యూఢిల్లీ, జూలై 25 (పిటిఐ యుఎన్ఐ)

పార్లమెంట్ వర్షాకాల సమావేశం నేడు ప్రారంభమైనప్పుడు ఉభయ సభలలోను గత 18 సంవత్సరాలలో ఎన్నడూ కనీవిని ఎరగని గలభా చెలరేగడంతో సభాకార్యక్రమాలను వాయిదా వేయవలసిన పరిస్థితులు ఏర్పడడమేకాక స్పీకర్ ఆరుగురు సభ్యులను సస్పెండ్ చేయడం కూడా జరిగింది.

లోక్‌సభలో మొదట ఉత్తరప్రదేశ్ ఉద్యోగుల సమ్మె గురించి చర్చ లేవదీయాలని తరువాత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షం తెచ్చిన అవిశ్వాస తీర్మానంపై ముందుగా చర్చ జరిగేటట్టు చేయాలని ప్రయత్నించి. వివలులైన ప్రతిపక్ష సభ్యులు సభా కార్యక్రమానికి అంతరాయం కలిగించారు. రాజ్యసభలో యు.పి. వ్యవహారంపైనే గందరగోళం ఏర్పడినది.

రాజ్యసభలో రాజ్ నారాయణ్ గౌడె మురహరి అనే ఇద్దరు సభ్యులను సస్పెండ్ చేశారు. కాని తుదకు వారిని బలవంతంగా సభనుండి గెంటివేయవలసి వచ్చినది. పరిస్థితి అదుపులో లేకుండా పోయే సూచనలు ఉన్నందున అప్పుడు సభాధ్యక్ష స్థానంలో ఉన్న ఉపాధ్యక్షురాలు శ్రీమతి వయలెట్ అల్వా సమావేశాన్ని వాయిదా వేశారు.

సస్పెండ్ చేయబడిన లోక్‌సభ సభ్యులలో శ్రీ మహమ్మద్ ఇలియాస్ (కమ్యూ) వర్షాకాల సమావేశం ముగిసే వరకు, ఆయన పార్టీకే చెందిన జైలహాజుర్ సింగ్‌ను వెంటనే రెండు రోజులపాటు, శ్రీ హోమీదాజీని 15 రోజులపాటు సస్పెండ్ చేశారు.

దేశ ఆర్థిక వ్యవహారాలపై సభ చర్చజరపాలనికోరుతున్న ప్రభుత్వ తీర్మానంపై ముందుగానే అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగాలని వారుకోరారు. కాని అందుకు స్పీకర్ సమ్మతించకపోగా వారు సభా కార్యక్రమం కొనసాగకుండా అంతరాయాలు కల్పించారని భావించారు.

అంతకుముందు 10 రోజులపాటు సభ నుండి బహిష్కరించబడిన శ్రీ ఎస్.ఎమ్ బెనర్జీ సభలో నుండి వెళ్ళిపోవాలన్న స్పీకర్ ఆదేశాన్ని తిరస్కరించగా స్పీకర్ గంటసేపు సభను వాయిదా వేయవలసి వచ్చినది. ఏ సభ్యుడినైనా సభలోనుండి గెంటివేస్తే సహించబోమని కొత్తోద్రిక్తులైన ప్రతిపక్ష సభ్యులు గట్టిగా పేర్కొన్నారు.

రాజ్యసభలో ఇదివరకెన్నడూ సహరాపిబ్బంది సభ్యులను బలవంతంగా సభ నుండి గెంటివేయవలసిన అవసరం రాలేదు. నేడు డజన్ మంది సహరా సిబ్బంది రాజ్ నారాయణ్‌ను గౌడె మురహరిని సభ నుండి గెంటివేస్తుంటే ప్రతిపక్ష సభ్యులు సిగ్గు సిగ్గు అని అరచారు.

కార్యక్రమానికి ఆటంకం

ఉభయ సభలలోనూ నేడు కార్యక్రమం ఏమీ జరగనట్లే. లోక్‌సభ సమావేశం ముగియడానికి కొంచెం సేపు ముందు స్పీకర్ ఇలియాస్ అనే సభ్యుడిని ఈ వర్షాకాల సమావేశం ముగిసే వరకు సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. అయితే ఈ నిర్ణయాన్ని సభ ఆమోదించవలసి ఉన్నది.

లోక్‌సభ మధ్యాహ్నం సమావేశమైనప్పుడు ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని ముందు చర్చించాలా లేక కార్యక్రమంలో పేర్కొన్న ప్రకారం ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం సమర్పించే నివేదికను ముందు చర్చించాలా అన్న ప్రశ్నమీద వాదోపవాదాలు ప్రారంభమైనాయి.

ఎజెండా ప్రకారం పెట్టాలన్న ప్రభుత్వ వాదాన్ని స్పీకర్ సమర్థించారు. ఆర్థిక మంత్రి శ్రీ సచీంద్ర చౌధరి లేచి తమ ప్రసంగం ప్రారంభించారు. ఇంతలో ప్రతిపక్ష సభ్యులందరూ లేచినిల్చుని అవిశ్వాస తీర్మానంపై ముందుచర్చజరపాలన్న తమ కోర్కెను అంగీకరించేవరకు ఆయన ప్రసంగాన్ని సాగనివ్వం అని ఏకకంఠంతో అరిచారు.

సభాకార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగ నివ్వాలని స్పీకర్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు

అంతేకాక ప్రతిపక్షసభ్యులు ప్రభుత్వాన్ని, సభాపతినికూడా దుర్భాషలాడారు. సస్పెండుచేయబడిన సభ్యులను బలవంతంగా లయటికి గెంటివేసినట్టయితే సభలో "రక్తపాతం" జరగగలదనికూడా ఇలియాస్ హెచ్చరించారు.

ఈగలభాలో ఆర్థికమంత్రి ప్రసంగం ఏమీ వినపడలేదు.

అధికార తీర్మానాన్ని అవిశ్వాస తీర్మానంకంటె ముందుగా చర్చకు తీసుకున్నందుకు నిరసనగా ద్రవిడమున్నేట్ర కగళం పార్టీకి చెందిన మనోహరన్ అయన అనుయాయులు సభనుండి నిష్క్రమించారు.

ఇటీవల తాము జరిపిన విదేశపర్యటనగురించి ప్రధానిచేసిన ప్రకటనను మాత్రం సభ్యులు విన్నారు.

రాష్ట్రపతి బెంగుళూరు ఆగమనం

బెంగుళూరు, జూలై 25 (పి.టి.ఐ)

మైసూరు రాష్ట్రంలో పర్యటించడానికై రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు ఇక్కడికి ప్రత్యేక విమానంలో వచ్చారు.

గవర్నర్ శ్రీ వి.వి. గిరి, ముఖ్యమంత్రి నిజలింగప్ప అధికారులు, అనేకులు పెక్కుమంది విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతమిచ్చారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ విమానాశ్రయం నుండి నేరుగా రైలుస్టేషన్‌కు వెళ్లారు. అక్కడనుండి మైసూరుకు ప్రత్యేక రైలులో బయల్దేరారు. మైసూరు విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవాలకు ప్రారంభోత్సవం చేయడానికై అయన అక్కడికి వెళ్లారు.

ఏప్రిల్ నెలలో కేంద్ర ప్రభుత్వానికి 129కోట్ల 24 లక్షల ఆదాయం

న్యూఢిల్లీ, జూలై 26

ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో పన్నుల వసూళ్ల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి 129 కోట్ల 24 లక్షల రూపాయల ఆదాయం లభించింది. కిందటేడు ఇదే నెలలో కేంద్ర ప్రభుత్వానికి 112 కోటి 78 లక్షల రూపాయలు మాత్రమే ఆదాయం వచ్చింది.

వాణిజ్య శాఖకు కొత్త కార్యదర్శి

న్యూఢిల్లీ, జూలై 25 (యు.ఎన్.ఐ)

బ్రస్సెల్స్‌లో భారత రాయబారిగా ఉన్న కె.వి. లాల్‌ను వాణిజ్యశాఖ కార్యదర్శిగా నియమించారు. ఆయన రేపు కొత్త పదవీ బాధ్యతలను స్వీకరిస్తారు.

కామారెడ్డి సమీపంలో రైలు మార్గానికి గండ్లు

ప్రత్యేక సరాసరి రాకపోకలకు అంతరాయం

హైదరాబాద్, జూలై 25

భారీ వర్షాలవల్ల కామారెడ్డి-ఉప్పలవాయి స్టేషనుమధ్య రైలుమార్గానికి గండ్లుపడ్డ కారణంగా కాచిగూడా-నిజామాబాద్ సెక్షన్‌లో రైళ్ళసరాసరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

కాచిగూడా నుండి బైలెల్లిన ప్యాసింజర్ (పెయిన్లను కామారెడ్డి వద్దను, మన్నాడ్ వెపునుండి వచ్చే (పెయిన్లను ఉప్పలవాయి స్టేషన్‌తోను నిలిపివేసి అక్కడనుండి వెనుకకు పంపుతున్నారని సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ కార్యాలయం జారీచేసిన పత్రికా ప్రకటనలో తెలియచేశారు. ఈ మార్గంలో కొన్ని ప్యాసింజర్ (పెయిన్లను రద్దు చేసారు కూడా.

రైలుమార్గం మరమ్మతు జరుగుతున్నదని ఆ ప్రకటనలో చెప్పారు.

"తిరుగుబాటు మంత్రుల రాజీనామాలేవీ ఇంకా చేరలేదు"

ముఖ్యమంత్రి ప్రకటన

మదరాసు జూలై 25 (యుయన్ఐ)

తిరుగుబాటు మంత్రుల రాజీనామాలేవీ లేవి ఇంతవరకు తనకు చేరలేదని, శాసన సభ్యుల రాజీనామాలు కూడా ఏవీ రాలేదని ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డి నేడు ఇక్కడి విమానాశ్రయంలో పత్రికా విలేకరులకు చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి చిదంబరం వెడుతూ దారిలో ఇక్కడికి వచ్చారు.

ఆంధ్ర రాజకీయాలలో ఇటీవలి పరిణామాలు టీకప్పులో తుపాను వంటివేనా? అని ఒక విలేకరి అడిగినప్రశ్నకు "అది ఎలా చెప్పగలం? వేచి చూడాలి" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

కాగా సభ్య కాంగ్రెస్ పార్టీలోనూ, రాష్ట్ర కాంగ్రెస్‌లోనూ అధికసంఖ్యాక సభ్యులు తనవే బలపరుస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్ర కాంగ్రెసు కమిటీ, ఎన్నికల సంఘం సమావేశాలు త్వరలో ఎర్పాటు చేయగలమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికా విలేకరులకు చెప్పారు.

ప్రభుత్వంపై అవిశ్వాసతీర్మాన ప్రతిపాదనకు లోక్‌సభ అనుమతి

వెంటనే చర్చ జరిపించాలని ప్రతిపక్షాల విఫల ప్రయత్నం

న్యూఢిల్లీ, జూలై 25 (పి. టి. ఐ)

ఆరు నెలల క్రితం అధికారంలోకి వచ్చిన ఇందిరాగాంధీ ప్రభుత్వంపట్ల అవిశ్వాసాన్ని ప్రకటించే తీర్మాన ప్రతిపాదనకు లోకసభ నేడు అనుమతించినది.

స్వతంత్రపార్టీ మినహా లోకసభలోని అన్ని ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులందరూ అంటే 60 మందికిపైగా ఈ తీర్మానాన్ని బలపరచారు. ఇది మితవాద కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ హిరేన్ ముఖర్జీ పేరుతో ఉన్న తీర్మానం. ఇటువంటివే మరో 10 తీర్మానాలు వచ్చాయికాని బ్యాలెట్‌లో ఇదే చెగ్గినది.

స్వతంత్రపార్టీ హిరేన్ ముఖర్జీ తీర్మానాన్ని బలపరచలేదుకాని, వారు కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెండు అవిశ్వాస తీర్మానాలు పంపారు. ఇందులో ఒకటి శ్రీ ఎమ్. ఆర్. మసానీ పేరుతో వచ్చినది, శ్రీ మసానీ యాపాయి విలువ తగ్గింపు నిర్ణయాన్ని ఆయన కారణంగా పేర్కొన్నారు.

అవిశ్వాస తీర్మానంపై చర్చకు తేదీ ఏదీ నిర్ణయించలేదు కాని, వచ్చే సోమవారంనాడు దీనిని చర్చకు తీసుకోవచ్చునని సభాధ్యక్షురాలు శ్రీ సత్యవాదినీ నాయర్ సూచించారు.

ప్రొఫెసర్ ముఖర్జీ తీర్మానాన్ని డిప్యూటీ స్పీకర్ చదువ నారంభించగా శ్రీ ఎమ్. ఆర్. మసానీ లేచి ఇతర తీర్మానాలను కూడా చదవాలని కోరుతూ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీశారు.

జనసంఘ వర్గం నాయకుడు యు. ఎమ్. త్రివేదీ, సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ మడిలాల్ బాగ్రీ, మితవాద కమ్యూనిస్టు శ్రీ డి. కె. తామ్ దేవన్ నాయర్, ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ మధు లిమాయె, డాక్టర్ రామ్ మనోహర్ లోహియా, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వి. కె. శాస్త్రి, ఆర్. ఎస్. పి సభ్యుడు శ్రీ త్రిదిబ్ కుమార్ చౌధరి ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎస్.ఎమ్. బెనర్జీ మిగతా అవిశ్వాస తీర్మానాల ప్రతిపాదకులు,

శ్రీ హిరేన్ ముఖర్జీ తీర్మానానికి ఇతర తీర్మానాలపై ప్రాధాన్యమివ్వడానికిగాను బ్యాలెట్ పద్ధతిని తిరస్కరించారని అన్నారు. జనసంఘ నాయకుడు శ్రీ ఎస్.ఎస్. ద్వివేది స్పీకర్‌ను అడిగారు. సభానియమాల క్రింద అన్ని తీర్మానాలు ఒకే రోజున చర్చకు రావడానికి విరుద్ధమైనదికదా అని కూడా అడిగారు.

ఈ తీర్మానాలన్నీ తమకు ఈ రోజు ఉదయం 10 గంటలకు అందాయని వాటిలో ఒక దానికి ప్రాధాన్యమివ్వాలనే మరోమార్గం లేకపోయిందని స్పీకర్ అన్నారు.

దేశఆర్థిక పరిస్థితిపై చర్చ జరపాలంటూ ఆర్థికమంత్రి శ్రీ సచీంద్ర చౌధరి తెచ్చిన తీర్మానం కంటె ముందు అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు తీసుకోవాలని కమ్యూనిస్టు సభ్యులు గట్టిగా కోరారు.

సభలో మెజారిటీ కలిగి ఉన్నందున సభా కార్యక్రమంలో ఏఅంశం ఎప్పుడు చర్చకు తీసుకోవాలన్న విషయం నిర్ణయించే అధికారం ఉంటుందని స్పీకర్ అన్నారు. కాగా ఇరుపక్షాలవారు పదిరోజులలోగా చర్చ జరిగేటట్లు చూడటమేనని అయన అన్నారు.

ఈ రూలింగ్ కమ్యూనిస్టు సభ్యులకు సంతృప్తిని కలిగించలేదు. శ్రీ హోమీ దాజీ ఏకేపదే సభా కార్యక్రమంలో లోక్యం కలుగజేసుకుంటూ అవిశ్వాస తీర్మానంపై ముందు చర్చ జరగాలని కోరుతుండటంతో స్పీకర్ ఆయనను 15 రోజులపాటు సస్పెండ్ చేశారు.

తమను సస్పెండ్ చేస్తున్న తీర్మానాన్ని కాని అది ఆమోదింపబడినట్టు కాని తాను వినలేదనికూడా శ్రీ దాజీ సభలో నుండి వెళ్ళిపోవడానికి నిరాకరించారు.

అప్పుడు స్పీకర్ మార్షల్‌ను పిలిచి శ్రీ దాజీని బయటకు పంపివేయవలసినదిగా ఆదేశించారు. కాని ఇంతలో పెక్కుమంది కమ్యూనిస్టు సభ్యులు అయనచుట్టు అడ్డంగా నిలబడటంతో స్పీకర్ మార్షల్‌ను తిరిగిరమ్మని ఆదేశించారు.

శ్రీ హోమీదాజీ మరోసారి సుదీర్ఘంగా మాటాడారు. అప్రమత్తానంతరం శ్రీమతి రేణు చక్రవర్తి అవిశ్వాస తీర్మానంపై ముందు చర్చకు అంగీకరిస్తారా అని స్పీకర్‌ను అడిగారు.

తాను ఇంకా విజ్ఞప్తులపై జాగ్రత్త పరిశీలించాలంటే ముందు ఖాళీ అవుతున్న స్థానాలను పాటించడం అవసరం" అని స్పీకర్ అన్నారు

అప్పుడు శ్రీ దాజీ లేచి వెళ్లిపోతూ ఇలా అన్నారు: "సభా మర్యాదను గౌరవాన్ని కాపాడటానికి నేను బయటకు వెళిపోతున్నాను. కాని ప్రభుత్వము పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని భంగపరుస్తున్నది. ప్రజలేదానికి సమాధానం మిస్తారు."

యు. పి. ఉద్యోగుల సమ్మె విరమణ

లక్నో, జూలై 25 (యుఎన్ఐ)

ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య ఒప్పందం కుదిరినందున ఉత్తరప్రదేశ్ ప్రభుత్వోద్యోగులు సాగిస్తున్న నిరవధిక సమ్మె నేడు విరమించబడింది.

ఉద్యోగుల నాయకులతో సుదీర్ఘమైన చర్చల అనంతరం తమ ఆఫీసునుండి బయటకు వచ్చిన ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీకి కొందరు ఉద్యోగులు పెక్కు పూలమాలలు వేశారు, సంయుక్త కార్యాచరణసంఘం కార్యదర్శి, సచివాలయ సిబ్బందిసంఘం అధ్యక్షుడు, కార్యదర్శులకు కూడా పూలమాలలు వేశారు.

ఈ ఆందోళన సమయంలో తమకు బలపరచిన వారిందరికీ కృతజ్ఞతలు తెల్పుతూ సంయుక్త కార్యాచరణ మండలి ఒక ప్రకటన చేసినది.

జూలై 14 నాటి లాఠీ చార్జీ సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలన్న ఉద్యోగుల కోర్కెలను ప్రభుత్వం అంగీకరించినది. ఉద్యోగులపై పెట్టిన కేసులన్నిటినీ ఉపసంహరించుకోవడానికి, సమ్మెకాలాన్ని గైర్ హాజర్ గా భావించకుండా ఉండడానికి కార్యపుత్వంపై సర్వత్రలా పరిశీలన జరపడానికి కూడా ప్రభుత్వం అంగీకరించినది. అంటే ఉద్యోగుల కోర్కెలు మూడింటిలో ప్రభుత్వం రెండింటిని అంగీకరించినదన్న మాట

మూడవది చీఫ్ సెక్రటరీని తల్లగామేక స్టేట్‌ను బదిలీ చేయాలన్నది.

నాగార్జునసాగర్ లో నీటిమట్టం పెరుగుదల

కుడి ఎడమగట్టులమధ్య రోడ్డుపై రాకపోకల నిలిపివేత

(ఆంధ్రభూమి వార్తాప్రతినిధి)

హైదరాబాద్, జూలై 25

నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో నీటిమట్టం గంటకు ఒకఅడుగు చొప్పున పెరుగుతున్నట్టు అక్కడ అధికార వర్గాలకు అందిన వార్తలు తెలుస్తున్నాయి.

పరివాహక ప్రాంతంలో కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నందువలన రిజర్వాయరులో నీటిమట్టం పెరుగుతున్నది. నిన్న ఉదయం రిజర్వాయరులో నీటి మట్టం 414 అడుగులు.

నీటిమట్టం 495 అడుగులకు చేరుకుంటే నీరు కాల్వలలోకి ప్రవహిస్తుంది. నీటిమట్టం ఇదే వేగంలో పెరుగుతూ ఉన్న పక్షంలో ఈ వారంలోనే కాలువలలోకి నీరు ప్రవహించవచ్చు.

నీటి మట్టం వేగంగా పెరుగుతున్నది కాబట్టి కుడిగట్టు ఎడమగట్టు మధ్యగల రోడ్డు పడుతమైనా నీటిలో మునిగిపోవచ్చనే అనుమానంపై ఈ రోడ్డుపై రాకపోకలు నిలిపి వేసారు.

భారతీయ కూలీలపై బర్మాకస్టమ్స్ సిబ్బంది కాల్పులు: ఒకరి మృతి

ఇంఫాల్ జూలై 25 (పి.టి.ఐ)

మణిపూర్ కెంగ్నోపాల్ బీడీఓ ఆఫీస్‌లోని పరిహద్దుగ్రామం మోరే వద్ద వంతెనకు మరమ్మతు చేస్తున్న పైపే తెగకుట్టడిన కూలీలపై బర్మా కస్టమ్స్ సిబ్బంది కాల్పులు సాగించినందున ఒక వ్యక్తి చెంటపి మరణించాడు. పెక్కుమంది గాయపడినారు.

జపాన్ నాయకులతో చర్చలకై టోక్యోకు గ్రోమికో రాక

టోక్యో, జూలై 24 పిటిఐ

వారం రోజులు జపాన్‌లో పర్యటించే నిమిత్తం సోవియట్ విదేశాంగ మంత్రి అండ్రే గ్రోమికో నేటి సాయంత్రం ఇక్కడికి వచ్చారు. జపాన్ విదేశాంగ మంత్రి అయనకు స్వాగతం చెప్పారు

కురిల్ ద్వీప సమూహానికి చెందిన నాలుగు దీవులకై జపాన్ హక్కు విషయం ప్రధానిఇసాకుపాటన్ గ్రోమికోతో చర్చలలో ప్రస్తావిస్తారు. పూర్వ జపాన్ అధీనంలో ఉన్న ఈ దీవులు రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం రష్యాకు స్వాధీనమైనాయి.

కె-జీ కేంద్ర ఉపమంత్రి రామస్వామి మృతి

మద్రాస్, జూలై 25 (పిటిఐ)

మాజీ కేంద్ర ఉపమంత్రి శ్రీ ఎస్ వి రామస్వామి నేటి ఉదయం ఇక్కడి అనారోగ్య హాస్పిటల్ లో మరణించారు. ఆయన వయస్సు 60 సంవత్సరాలు.

రక్తపుపోటు వ్యాధిబారంగా ఆయన గత ఐదురోజుల క్రితం ఆస్పత్రిలో చేరారు

శ్రీ రామస్వామి కౌతిక కాయాన్ని సేలంకు తీసుకు పోతున్నారు

శ్రీ రామస్వామి పార్లమెంటు సభ్యుడు. ఆయన లోక్‌సభకు సేలం నియోజకవర్గం నుండి ఎన్నికైనారు.

పాక్-చైనాల సంబంధాల వల్ల రాగల ప్రమాదం

ప్రభుత్వానికి తెలియకపోలేదని లోక్‌సభలో విదేశాంగ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 25 (పిటిఐ)

చైనా-పాకిస్తాన్‌ల మధ్య వృద్ధి చెందుతున్న సంబంధాలు ఎట్టివో సోవియట్ యూనియన్‌కు తెలుసునని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఈ "సంబంధాల"పై రష్యా అభిప్రాయాలను వెల్లడించడానికి శ్రీ సింగ్ నిరాకరించారు.

రెండు ప్రభుత్వాల మధ్య జరిగిన చర్చలను వెల్లడించడం ఆచారంకాదని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

లోక్‌సభ ప్రశ్నోత్తరాలసమయంలో నేడు మనూరు అరగంటసేపు చైనా-పాకిస్తాన్‌లు కుమ్మక్కుకావడం గూర్చి సభ్యులు అడిగారు. "ఈ ప్రమాదాన్ని మేము గుర్తించాము. దేశ సమగ్రతమ భద్రతమీకాపాడటానికిదౌత్యస్థాయిలో చర్యలు గైకొంటున్నామని. రక్షణావసరాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని శ్రీ స్వరణ్ సింగ్ హామీ ఇచ్చారు.

పాక్ మంత్రివర్గం నుండి భుట్టో నిష్క్రమణ. జాతీయ వృద్ధి చెందుతున్న పాక్-సోవియట్ సంబంధాల దృష్ట్యా చైనా నుండి పాకిస్తాన్ దూరమౌతున్నదని భావించవచ్చునా లేక ఇది "నమ్మించడానికి" జరుపుతున్న నాటకమా అని శ్రీ హెచ్.వి. కామత్ అడిగారు.

సోవియట్ యూనియన్ పాకిస్తాన్‌తో సంబంధాలను వృద్ధి చేసుకోవడంలోని ఆతృతను గూర్చి రష్యా కాని, పాకిస్తాన్ కాని అధికార ప్రకటన చేయాలి కాని కానీతో మనకు సంబంధంలేదని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

భుట్టో నిష్క్రమణ కేవలం ఆయనకు అయూబ్ ఖాన్‌కు, మాత్రమే సంబంధించినది. ఈ వ్యక్తిగత విషయాలనుగూర్చి మనం ఎక్కువగా పట్టించుకోకూడదని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

భుట్టోను గూర్చి ప్రస్తావిస్తూ శ్రీ కామత్ ప్రయోగించిన కొన్ని విశేషణాలపట్ల స్పీకర్ శ్రీ హనుమన్‌సింగ్ అభ్యంతరం తెల్పడంతో శ్రీ కామత్‌కు స్పీకర్ కు స్వల్పంగా మన్నిక జరిగినది.

పాకిస్తాన్‌కు చైనా సరఫరా చేసిన "మిగ్" విమానాలను నడపడంలోచైనా నిపుణులు పాకిస్తాన్ వైమానికదళానికి శిక్షణఇస్తున్నారని ప్రభుత్వానికి సమాచారంఅందినట్టు శ్రీ సింగ్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. చిటాగాంగ్ వద్ద నౌకాస్థావరాన్ని అభివృద్ధి చేయడంలో చైనా నిపుణులు పాకిస్తాన్‌కు సహాయం చేస్తున్నారా అనే విషయాన్ని గూర్చి మాకు ధృవీకరించలేనని లేక ఖండించమనలేనని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు. దానిని గూర్చి నిర్ధారణ చేసుకుంటే కాని ఏ విషయం చెప్పలేనని అయన అన్నారు.

తూర్పు పాకిస్తాన్ రక్షణార్థం చైనా పాకిస్తాన్‌లు రహస్యంగా ఒప్పందం కుదుర్చుకున్నట్టు భారత ప్రభుత్వానికి తెలియదని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు. తూర్పు పాకిస్తాన్‌లో చైనా సైనికారి కారులు గెరిల్లా శిక్షణ ఇస్తున్నారని, అజాద్ కాశ్మీర్ లోనూ పశ్చిమ పాకిస్తాన్‌లోనూ కూడా చైనా సైనికారి కారులు పాక్ సైన్యాలకు శిక్షణ ఇస్తున్నారని అయన చెప్పారు.

పత్రికల రిజిస్ట్రారుగా కె. ఎస్. రాంజాయ్

న్యూఢిల్లీ, జూలై 25 (పి.టి.ఐ)

వార్తాపత్రికల ప్రధాన సమాచారాధికారి కె. ఎస్. రాంజాయ్‌ని భారత దేశపు వార్తా పత్రికల రిజిస్ట్రారుగా నియమించారు.

అయన పదవి మూడవ పదవీ స్వీకారం చేశారు.

పత్రికలకు సంబంధించిన ప్రకటనను మాత్రం సభ్యులు విన్నారు.

నాగాలాండ్ తాజికిస్తాన్ పర్యటన సమాప్తి

వోల్గాగ్రాడ్ ప్రయాణం

దుషాన్బే, జూలై 25 (పి.టి.ఐ)

తాజికిస్తాన్ రాజధాని దుషాన్బేలో కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ కార్యక్రమాలు నేటితో పూర్తి అయినవి. నిన్న నేడు శ్రీ కామరాజ్ స్థానికసమస్యా వ్యవసాయం, నీటిపారుదల, వ్యవసాయ పరిశోధనాసంస్థ, గ్రంథాలయం, జవుళి మిల్లును సందర్శించడమేగాక స్థానిక నాయకులతో చర్చలు జరిపారు.

శ్రీ కామరాజ్ శనివారంనాడు రాత్రి మాస్కోనుండి ఇక్కడికివచ్చారు. కాశ్మీర్‌కు తాజికిస్తాన్‌కు మధ్య పదిమైళ్ళ ఆఫ్ఘనిస్తాన్ భూభాగం మాత్రమే ఉన్నది.

కామరాజ్ నేటి మధ్యాహ్నం ఇక్కడనుండి వోల్గాగ్రాడ్ నగరానికి బయల్దేరేముందు ఇక్కడ తాజికిస్తాన్ పార్టీ మేంటు సభ్యులభవనం అయన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు.

నేడు ఉదయం శ్రీ కామరాజ్ తాజికిస్తాన్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. మనోహరన్ అయన అనుయాయులు సభనుండి నిష్క్రమించారు.

ఇటీవల తాము జరిపిన విదేశపర్యటనగురించి ప్రధానిచేసిన ప్రకటనను మాత్రం సభ్యులు విన్నారు.

ఇండోనేషియా ప్రధానిగా సుహార్తో

జకార్తా జూలై 25 (ఎ.పి)

ఇండోనేషియా నైతికాధిపతి జనరల్ సుహార్తో మాతన మంత్రిమండలిలో తమను ప్రధాన మంత్రిగా నేడు ప్రకటించుకొన్నారు.

మాతన మంత్రిమండలిలో ముఖ్యులైనవారుగా పరిగణింపబడే అదుగురు మంత్రులు. 24 మంది ఇతర మంత్రులు ఉండగలరని ఈ సరళ మహార్తో నేడు ప్రకటించారు.

కాశ్మీర్ పట్ల మనస్కోవైఖరి యథాతథం

సోవియట్ నాయకులు హామీ ఇచ్చారని పార్లమెంట్‌లో ప్రధానిఇందిర ప్రకటన

న్యూఢిల్లీ జూలై 25 (పి.టి.ఐ)

కాశ్మీర్ సమస్యపట్ల లేదా పాకిస్తాన్ పట్ల సోవియట్ వైఖరిలో మార్పు రావలేదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు పార్లమెంటు ఉభయ సభలలోను స్పష్టంగా చెప్పారు.

పాకిస్తాన్-సోవియట్ యూనియన్ మధ్యసంబంధాలు పెంపొందడం ద్వారా ఇండియాతో సోవియట్ యూనియన్ మైత్రికి విఘాతం ఉండబోదనీ, తాము ఇటీవల మాస్కో సందర్శించినపుడు సోవియట్ నాయకులు ఈ విషయంలో తమకు హామీ ఇచ్చారని ఆమె చెప్పారు.

కైరో, బెల్గ్రేడ్, మాస్కోనగరాల సందర్శనపై ప్రధాని ప్రకటనచేస్తూ, కాశ్మీర్ విషయంలో తమ వైఖరిలోని మార్పుమాత్రమూ మారలేదని సోవియట్ నాయకులు హామీ ఇచ్చారని తెలియచేసారు, ఇండియాకు అనుకూలమైన ప్రధాన సమస్యలకు సంబంధించినమౌలిక విషయాలలో కూడా సోవియట్ యూనియన్ వైఖరి యథాతథంగానే ఉన్నదని ఆమె చెప్పారు.

అయుధాలను కానీ, సైనిక వరికరాలనుకానీ తాము పాకిస్తాన్‌కు సరఫరా చేయలేదనీ, ఈ విషయంలో పాకిస్తాన్‌తో తాము ఎట్టి ఒప్పందాలను కుదుర్చుకోలేదని సోవియట్ నాయకులు హామీ ఇచ్చారని కూడా ప్రధాని చెప్పారు.

ప్రెసిడెంట్ జాకీర్ హుసేన్, ప్రెసిడెంట్ టిటోలతోను తాముజరిపిన చర్చలలో పరస్పరం అనుకూలమైన విషయాలపై ఇండియా-ఐక్య అరబ్ రిపబ్లిక్ మధ్య, ఇండియా-యుగోస్లావియా మధ్య పరస్పర సందర్శనలు జరగాలని అంగీకరించినట్టు శ్రీమతి ఇందిరాగాంధీ వివరించారు.

అలీన విధానాన్ని చైతన్యవంతమైన శక్తిగా రూపొందించేందుకు పరస్పరం సహకరించాలనికూడా ఆ ఇద్దరు నాయకులు ఒప్పుకున్నారని ఆమె చెప్పారు.

కైరో, బెల్గ్రేడ్, మాస్కో నగరాలలో జరిపిన చర్చలలో, ఇండియాపట్ల చైనా ప్రదర్శిస్తున్న శత్రుత్వవైఖరి, కమ్యూనిస్టు ధోరణి గురించి చర్చలు జరిపాము. చైనాసుండి పొంచిఉన్నట్టి ప్రమాదాలను ప్రతి ఒక్కరూ గ్రహించారు

రూపాయివిలువ తగ్గింపు విషయం చర్చలలో ప్రస్తావనకురాలేదు. కాని

(మిగతా 6 వ పేజీలో)

య

పంచాంగం

మంగళవారం-జూలై 26

స్వస్తిశ్రీ శాంద్రమాన పరాభవ నామ సంవత్సర ఆషాఢ శుక్ల నవమి ఉదయం గం 10-51 ని.వరకు తదుపరి దశమి విశాఖ సాయంత్రం గం. 9-35 ని వరకు తర్వాత అనురాధ వర్జ్యం రాత్రి గం. 1-40 ని.ల నుండి 3-18 ని.ల వరకు.

ఉదయము వ్యాపార సంబంధ విషయాలకూ క్రీడారంగ సంబంధ విషయములకూ మాతృదేవతల దర్శనములు, ఉద్యోగ ప్రయత్నములు. స్వాస్థ్యలేమి మూలకొనుటయే మంచిది

మధ్యాహ్న సాయం సమయములు బహిరంగ సభలకు. స్వాస్థ్యలేమివలన వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ శుభము.

వ్యాపార రంగం:- వెండిబంగారములు, స్టాకులు. షేర్లు దర హెచ్చును. మూలెలూ, మూలెగింజలు, ప్రత్తి జనవరి యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

మంగళవారం 26, జూలై 66

వలలో ఇరుక్కున్న జాతి

క్షమంతట తామే క్రమక్రమంగా అల్లిన బ్రహ్మాండమైన వలలో పాలకవర్గం యిరుక్కుని అందులో నుండి బైటకు రాలేక కాళ్లుచేతులు తన్నుకుంటూ బందీ అయింది. అంతటితో ఆగితే యిబ్బంది లేకపోవును. మొత్తందేశాన్ని ఆ వలలో బంధించ చేసింది. బైటపడే మార్గమేమిటి?— కాళ్లు ఛేదించడం ఎలాగ? వాళ్లకే తెలియడం లేదు. ఆ విషయాన్ని ప్రజల నుండి మరుగుపరచడానికి రకరకాల వినతపంజాయీలు చెపుతూ, ఓదారుస్తూ, ఆశలు పెడుతూ కాలక్షేపం చేస్తున్నది. ఎన్నాళ్లని? వలలో యిరుక్కున్న కొద్దీ వారిలో కలుంచాతపం కొరవడి, దేశం సంగతి మరిచిపోయి అల్పప్రయోజనాలను అభివర్ధనచుకుంటున్నారు. తమలో తాము కలహించుకుంటూ మానసిక దారుఢ్యాన్ని కోల్పోయి రానురాను నీరసించి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు.

అటువంటివాళ్లు సాధించేదేముంటుంది? అందువల్లనే ఒక సమస్యకు మరొక సమస్య వచ్చి చేరి కొత్తవీ పాతవీ అన్నీకలిసి తిష్ఠ వేస్తున్నాయి గాని, ఏ ఒక్కటీ పరిష్కారం కావడం లేదు. అందులోనూ యిటీవల మరిమరీ దేశం దిగజారిపోతున్నది. ప్రభుత్వ నిస్సహాయత చూస్తూంటే బాధకలుగుతున్నది.

అటు అమెరికా, యిటు రష్యా రెండు దేశాల ప్రభుత్వాలనూ ప్రసన్నం చేసుకోవడంలో సంతసకోకవ్యక్తిత్వమంటూ లేకుండా పాలకవర్గం చేసుకుంది. దేశవిరింపు తప్ప వెన్నెముక లేనిపాలకవర్గాన్ని ఏ రోటి దగ్గర ఆ పాటపాడే పాలకవర్గాన్ని, అందరూ చులనక చేయడంలో ఆశ్చర్యమేముంది? మన ప్రధాని అమెరికా వెళ్లి ప్రజాస్వామ్యపు విశిష్టత గురించీ, ప్రయివేటు రంగంలో పరిశ్రమల ఉత్కృష్టతగురించీ మాడాడు. ప్రెసిడెంట్ జాన్సన్‌ను మెప్పించాలనిచూశారు రూపాయి విలువ తగ్గిస్తే ఆర్థిక సహాయం యథాప్రకారం వస్తుందనే సూచనను తరసావహించి వెంటనే ఆ పని చేశారు.

దేశం ఆర్థికంగా సంక్షోభంలో పడిందిగాని సహాయం మాత్రం రాలేదు. లోకువవడానికి సిద్ధపడిన తర్వాత జరిగేది అంతేగదా!

అమెరికాతో పోత్తుచూసి రష్యా కినుక వహించింది. వెంటనే ప్రధాని మాస్కో పరుగెత్తారు. సామ్రాజ్యవాదులను, వలసవాదులనూ ఖండించారు. సోవియట్ వైఖరిలో మార్పు రాలేదుగాని, మన అవకాశవాదాన్ని చూసి అమెరికన్ పాలకులకు ఆగ్రహంవచ్చింది. స్వంతంగా ఒక పాలసీ, ధైర్యమైన విధానం లేని పాలకవర్గానికి లభించే సత్కారం మరొక విధంగా ఎలా ఉంటుంది? ఆఖరికి ప్రెసిడెంట్ నాసర్, ప్రెసిడెంట్ టిటో,—వాళ్లు కూడా పూర్వపు స్నేహాన్ని ప్రదర్శించడంలేదు. భద్రతా మండలిలో సభ్యత్వానికి మన దేశం పోటీ చేయాలని అనుకుంటూంటే, ఈజిప్టు, సోవియట్ రష్యా నియంతలు మనల్ని నిరుత్సాహపరచి సిరియా అభ్యర్థిత్వాన్ని బలపరచదలచుకున్నారు! ప్రియ బాంధవులు కూడా మనల్ని వదిలేస్తున్నారు! మన వలుకుబడి అంతలో ఉంది! వాళ్ల వైఖరి మారిపోతున్నదనే సత్యాన్ని మన పాలకవర్గం గ్రహించకండా భూతకాలపు స్మృతులలోనే జీవిస్తున్నది.

పోనీ స్వదేశంలో ఏమి సాధిస్తున్నట్లు? రూపాయి విలువ తగ్గింపు వల్ల వచ్చిన దుష్ఫలితాలను కొంచెమైనా నివారించలేని నిస్సహాయ స్థితిలో ఉంది. వర్తకవాణిజ్య వర్గాలతో రకరకాలుగా ఉన్న అవపరాల మూలంగా నేమి, కలుషపూరితమైన ప్రభుత్వ యంత్రాంగం వల్లనేమి, ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ తమలో పెరుగుతున్న దౌర్బల్యాల వల్లనైతేనేమి, ధరల పెరుగుదలనూ ద్రవ్యోల్బణాన్నీ అరికట్టడం పాలకవర్గానికి అసాధ్యం. అధికధరలు తమనుగాని తమ మిత్రవర్గాలనుగానిఏమాత్రం బాధించవు. స్వల్పాదాయ వర్గాలవారు బాధభరించలేక ఉద్యమాలు లేవదీస్తే, దండనీతితో నిరాక్షిణ్యంగా అణిచివేస్తే సరిపోతుంది.

అంతేకాక, బ్రిటిష్ వారి నుండి పేర్చుకున్న "విభజించి పాలించు" అనే సూత్రం ఉండనే ఉంది. ఎక్కడికక్కడ సంఘాన్ని విడదీసి, చీలికలు తెచ్చి కుల, ప్రాంతీయ, మత విభేదాలను రెచ్చగొట్టి అందరినీ అయోమయంలో పెడితే కొందరికి ఎరలు చూపించి, మరికొందరిని భయపెట్టి చివరకు అందరినీ అయోమయంలో పెడితే సరిపోతుందిగదా!

ఆ పద్ధతులను చేపట్టే పాలకవర్గంవారు చివరకు తాము కూడా స్వార్థప్రయోజనాలకు లొంగిపోయి, ఐకమత్యాన్ని పూర్తిగా చెడగొట్టుకుని, తమలో తాము కలహించుకుంటూ అదుగుమెట్టులకు దిగజారక తప్పదు. నేడు అదే జరుగుతున్నది వాళ్లు కూడా వలలో ఇరుక్కున్నారు తాము బైటకు రాలేరు; దేశాన్ని బైటకుతియ్యలేరు అదీ నేటి స్థితి. అంతర్జాతీయంగా దేశ ప్రతిష్ఠ నీరసించడంలో ఆశ్చర్యమేముంది?

హైదరాబాద్ గుంటూరు ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్ ఏర్పాటుకై విజ్ఞప్తి

గుంటూరు జూలై 25

గుంటూరులోని అరండలు పేట, బ్రాడీపేట. ప్రాంతాల వారికి వీలుగా రైల్వే స్టేషనులోని ప్రత్యేక రైలు ఏర్పాటు చేయవలసినదని అరండలు పేట మొదటి లైను వరకు పొడిగించి అద్దాట ఒక బుకింగ్ ఆఫీసుకు తెరవాలనీ, హైదరాబాదు- గుంటూరు ఎక్స్‌ప్రెస్ ఒక దానిని నడిపి, గుంటూరు జిల్లా ప్రజలకు సౌకర్యం కల్పించాలనీ తెనాలి రైల్వే లైన్లకోసం ఫ్రాసింగ్ వద్ద ఒక గేటర్ ప్రత్యేకని నిర్మించాలని కోరుచూ బ్రాంచ్ కార్యదర్శి శ్రీ కె. రామారావు కేంద్ర మంత్రి శ్రీ కె. రామారామయ్యకు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు మంత్రి సావధానంగా విని ఈ అంశాలను రైల్వే మంత్రిత్వశాఖకు తెలియజేస్తామని వాగ్దానం చేశారు.

(స్వ. వి)

చిక్కడపల్లిలో సంగీత సభ

హైదరాబాదు జూలై 25

చిక్కడపల్లిలోని కార్మిక సంక్షేమ కేంద్రంలో శ్రీ త్యాగరాయ గానసభ వారి మూడవ సంగీత సభాకార్యక్రమం ఇటీవల జరిగింది. ప్రభుత్వవ్యాయశాలా కార్యదర్శి శ్రీ డి సూర్యనారాయణ స్వామి అధ్యక్షత వహించారు.

సంగీత విద్వాంసులూ పురస్కృతులూ విచ్చేసిన ఈ సంగీత సభలో శ్రీమతి మాంతిపద్మనాభరావు గాత్ర కచ్చేరి జరిగింది. శ్రీ వేణి శ్రీరామశర్మ వయొలిన్, శ్రీ కె.ఎస్ ఆర్. కృష్ణమోహనరావు మృదంగం వాయించారు సుమారు మూడు గంటలసేపు సాగిన ఈ కచ్చేరిలో శ్రీమతి మాంతిపద్మనాభరావు తమ గాత్ర సౌష్ఠవంతో అరవిందుణ్ణి ప్రియ మోహనతోడి, అఖిరి హిందోళ గానాలాపనలతో కీర్తనలుపాడి శ్రోతలను ఆనందపరవశులనుచేసి నభ్యుల హర్షధ్వానాలను పలుమార్లు అందుకున్నారు.

కార్యక్రమానంతరం సభ ఉపాధ్యక్షులు శ్రీ కె. రామారావు వందన సమర్పణచేస్తూ, బాలుగవ సంగీతసభలో 18వగస్టున శ్రీ పేక్ వాసుదేవ పాపాజీ పార్టీవారిచే క్లారినెట్ వాద్య కచ్చేరి జరుగుతుందని ప్రకటించారు.

యు.పి. ప్రభుత్వంతో చర్చలు జరపడానికి ఉద్యోగుల షరతు

లక్నో జూలై 25 పి టి ఐ

ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వంతో గౌరవ ప్రదమైన పద్ధతిలో చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నారని ఉద్యోగులసంయుక్త కౌన్సిల్ కార్యదర్శి శ్రీ పి ఎన్. మమలీ నిన్న ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు అయితే అందరికీ సంతృప్తికరమైన పద్ధతిలో చర్చలు ప్రారంభంకావడానికి అనువైన వాతావరణాన్ని ప్రభుత్వం సృష్టించాలని ఆయన అన్నారు

ఉద్యోగులను సస్పెండ్ చేయడానికి తొలగించడానికి తదితర చర్యలకూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోకపోతే తప్పనిసరులు జరపడం సాధ్యంకాదని తమ కౌన్సిల్ ఇదివరకే స్పష్టం చేసిందని ఆయన అన్నారు.

ఉద్యోగులపై జరిగిన లాఠీచార్జిపై న్యాయవిచారణ జరిపిస్తామని తదితర దమన చర్యలను విరమించుకోవాలనీ ప్రభుత్వం బహిరంగంగా ప్రకటించాలి అంతవరకూ చర్చలు ప్రారంభించడం సాధ్యంకాదు. తెలపోతే ప్రభుత్వం నిజంగా ఈ సమస్యను పరిష్కరించాలని భావిస్తున్నట్టు అనుకోవడానికి వీలులేదు అనికూడా ఆయన అన్నారు

కౌన్సిల్ వెలువరచేతా కానిమ్మైనా విరమించి వద్దనీ తమ కోర్కెలను పరిశీలించుకోవడానికి గౌరవప్రదమైన ఒప్పందం కుదిరేదాకా కౌన్సిల్ వెలువ నివ్వదనీ, ఉద్యోగులు దృఢంగా నిలబడి పోరాడాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగులు వెంటనే హాజరుకావాలని కోరుచూ ప్రచురితమవుతున్న కరపత్రాలను గుర్తించవద్దనీ, అవి "కేవలం కట్టుకథలు పెడదారిని పట్టించేవి" అని ఆయన చెప్పారు.

విద్యార్థుల సమ్మె

ఈలోగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యా సంస్థలలోనూ విద్యార్థులు సమ్మె చేయాలని రాష్ట్ర విద్యార్థుల కార్యాచరణ సమితి అధ్యక్షుడు విజయపి చేశారు. రాష్ట్రప్రభుత్వం సరంతశంగా అమానవీయంగా ప్రవరిస్తోందని ఆయన ఆరోపించారు

పత్రికా రచయితల నిరసన

లక్నో పత్రికా రచయితల సంఘం నిన్న ఇక్కడ అత్యవసర సమావేశం జరిపి సమ్మె వార్తలను సేకరిస్తున్న పత్రికారచయితలపట్ల పోలీసులప్రవర్తన గురించి నిరసన తెలియజేసింది విలేకరులపై దౌర్జన్యానికి పూనుకొన్నారు నిర్బంధించారు. వారి కెమెరాలను నష్టపరచారు అని ఈ సమావేశం పేర్కొన్నది ఈ సంఘటనల్లో కార్యదర్శి గల పోలీసు అధికారులుకూడా పాల్గొనడం అత్యంత ఆక్షేపణీయం అని కూడా ఈ సమావేశం ఆరోపించింది

పత్రికా విలేకరుల కర్తవ్య నిర్వహణలో అంతరాయం కల్పించవద్దనీ, సమ్మెగురించి వరియేస, అధికార పూర్వకమైన సమాచారం సేకరించే అవకాశం ఇవ్వాలని పోలీసులకూ, న్యాయశాఖకూ ప్రభుత్వం తక్షణం ఉత్తర్వులు ఇవ్వాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

పోలీసులు వక్రపరచిన కెమెరాలకై తగిన పరిహారం కూడా ఇప్పించాలని ఈ సమావేశం కోరింది

ఉపాధ్యాయుల మద్దతు

ఉత్తరప్రదేశ్ హైయర్ సెకండరీ టీచర్ల సంఘం కార్యవర్గం ప్రభుత్వోద్యోగుల కోరికలను సమర్థించింది ప్రభుత్వ దమన చర్యలను ఖండించింది.

రాష్ట్ర విశ్వవిద్యాలయ అధ్యాపకుల సంఘం, మాధ్యమిక పాఠశాలల సంఘం సంయుక్తంగా సమావేశమై ఉద్యోగుల న్యాయబద్ధమైన కోర్కెలను ప్రభుత్వం ఆమోదించాలని విజ్ఞప్తి చేశాయి

సమ్మె చేస్తున్న ఉద్యోగుల పిల్లలు వివిధ విద్యాలయాలలో చదువుకొంటున్నారు. వారి తలిదండ్రుల సమ్మెపట్ల వారుకూడా ఆందోళన చెందుతున్నారు ఈ సమస్యను తక్షణం పరిష్కరించకపోతే మరికొన్ని సమస్యలు తలెత్తవచ్చును. విద్యార్థులను ఎంతో కాలంవరకు అదుపు చేయడం సాధ్యంకాదు అని కూడా ఈ సమావేశం వివరించింది.

విద్యాలయాల మూసివేత

ఈలోగా కాన్పూరు, మీరట్, ఆగ్రాలలోని విద్యాలయాలను 25 నుండి 27 వరకు మూడు రోజులపాటు మూసివేయాలని విద్యాలయాల ప్రధానాధికారులు నిర్ణయించారు.

కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 25 (పి.టి.ఐ)

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, ఉద్యోగుల మధ్య ఒక ఒప్పందం కుదరాలని ఈ రాష్ట్రానికి చెందిన తొమ్మండుగురు కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు విజ్ఞప్తి చేశారు

ఉద్యోగులు తమ తొమ్మిది రోజుల సమ్మెను విరమించాలని, ఉద్యోగుల న్యాయబద్ధమైన కోరికలను తీర్చడానికి అనువైన కరువుభత్యం ఇచ్చే పద్ధతిని ప్రభుత్వం రూపొందించాలని, వీరు మొన్న సాయంకాలం విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

ఈ ప్రకటనపై శ్రీమతి విజయలక్ష్మి పండిట్, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రఘువాధసింగ్ ప్రభృతులు సంతకాలు చేశారు.

ఉద్యోగుల సమస్యపట్ల పార్లమెంటు సభ్యులు తమసానుభూతినివ్యక్తంచేశారు. తమ న్యాయమైన కోర్కెల సాధనకై వారు ఇంతటి తీవ్ర ఉద్యమానికి పూనుకోవడం భావ్యమేనా ఆలోచించాలని కూడా వారు విజ్ఞప్తి చేశారు.

సంతకం కూడా మనలోని వారే నభీ వారు ప్రభుత్వానికి వెన్నెముక వంటి వారనీ ప్రతిష్ఠ కోసం ప్రాకులాడకుండా గౌరవ ప్రదమైన ఒప్పందం కుదుర్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించాలనీ వారు విజ్ఞప్తిచేశారు.

శ్రీమతి విజయలక్ష్మి, శ్రీ రఘువాధసింగ్‌తోపాటు శ్రీ మహావీర్ త్యాగి, శ్రీ భక్తబాధరాయ్, శ్రీ కె. డి. మాలవీయ, శ్రీ జోగేందర్ సింగ్, శ్రీ సుమన్ ప్రసాద్ శుక్ల, శ్రీ బి. కె. రావన్, శ్రీ ఎమ్ పి భార్గవ, శ్రీ ఎమ్. ఆర్ షేర్వానీ, శ్రీ బాలకృష్ణసింగ్, శ్రీ ఎమ్. ఎస్. ఎస్. దిఘా, శ్రీ చంద్రశేఖర్ కూడా ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

ఎస్. ఎస్. పి. తీర్మానం

న్యూఢిల్లీ, జూలై 25 (పి టి ఐ)

ప్రభుత్వం అన్ని రకాల దమనచర్యలను తక్షణం విరమించుకోవాలనీ, ఉద్యోగులు తమ ఉద్యమాన్ని విరమించి ప్రభుత్వంతో గౌరవప్రదమైన ఒప్పందం కుదుర్చుకోవాలనీ ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది

ఇక ఎంత మాత్రం కాలయాపన లేకుండా ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలని ప్రభుత్వానికి ఒక తీర్మానం ద్వారా ఈ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది

ప్రభుత్వం అవలంబించిన విధానమే పరిస్థితి ఇంత ఘోరంగా పరిణమించడానికి కారణమని ఈ తీర్మానం పేర్కొన్నది.

వివిధ పదార్థాలలో కల్తీ నిరోధానికి స్వచ్ఛంద సంస్థల కృషి

గుంటూరు మునిసిపల్ సెక్రటరీ సూచన

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, జూలై 25

సామాజిక సేవా సంస్థలు, ముఖ్యంగా రోటరీ క్లబ్ సమాజంలోని కల్తీని నిరోధించాలనీ, ప్రతిపదార్థం కల్తీగా తయారయి మానవుల ఆరోగ్యాన్ని చెడగొట్టుతున్నదనీ. కనుక సమాజ ఆరోగ్యం దృష్ట్యా కల్తీని అరికట్టాలని అంధ్రగొండి జిల్లా, అనిసిటి జాక్ మార్కెటింగ్-వీని అన్నిటిలో పోలిస్తే వస్తువుల కల్తీ అధికంగా ప్రమాదమైనదని గుంటూరు మునిసిపాలిటి సెక్రటరీ శ్రీ కాగూర్ లాల్ ఇటీవల గుంటూరు రోటరీ క్లబ్ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

సభకు రోటరీ అధ్యక్షులు శ్రీ వి.వి నరసి.హారావు అధ్యక్షత వహించారు కార్యదర్శి శ్రీ ఆర్. వి ఎస్. మల్యారావు స్వాగత వచనాలు పలికారు. యూనియన్ బ్యాంక్ ఏజంటు శ్రీ హెచ్. కె ముఖ్య అతిథిని పరిచయం గావించారు.

అనంతరం శ్రీ కాగూర్ లాల్ ఉపన్యసిస్తూ. 1966 లో గుంటూరు మున్సిపాలిటీ అయిందనీ అప్పటి నుంచి విద్యాలయం ఉపాధ్యక్షునికీ, వైద్య ప్రజారోగ్యశాఖ మంత్రికీ మనవిచేశా. అయినా ఇంతవరకూ మొదటి సంవత్సరం కోర్సులో చేరదలచుకొన్న విద్యార్థులకు దరఖాస్తు ఫారాలు ఇవ్వడంగాని రెండవ మూడవసంవత్సరాల కోర్సులపరీక్షల్లోపాసయినవిద్యార్థుల నుండి సర్టిఫికేట్ పరీక్షలకు ఫీజులు తీసుకోవడంగాని ప్రారంభం కాలేదు

విద్యార్థుల కాలం, ధనం, శక్తి సామర్థ్యాలు వ్యర్థమయి పోతున్నా అధికారులు పట్టించుకోకపోవడం న్యాయం కాదు.

కళాశాల ప్రిన్సిపాల్, విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు వైద్య, ప్రజారోగ్యశాఖ మంత్రి ముఖ్యమంత్రి కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి, తక్షణం చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను

జి. శివానందం

* * * *

జమిస్తాన్‌పూర్‌లో కుక్కల బెడద

అర్యా,

నగరంలోని జమిస్తాన్ పూర్‌లో కుక్కలబాధ ఎక్కువగాఉన్నది దారిన పోయేవారిని అకస్మాత్తుగావచ్చి కరుస్తున్నాయి. రాత్రివేళలో ఆ మార్గం వెంబడి వెళ్ళడంకష్టమవుతున్నది. కాబట్టి మున్సిపల్ అధికారులు ఈ విషయాన్ని గమనించి కుక్కల బెడదతీరుంటా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎస్. పి. రావు

జమిస్తాన్ పూర్

* * * * *

మెదక్ బాలికల ఉన్నత పాఠశాల దుస్థితి

అర్యా,

మనరాష్ట్రంలో, ముఖ్యంగా తెలంగాణాలో విద్యా బోధనాసౌకర్యాలు చాలా తక్కువగా ఉన్నాయి. విద్యా ప్రమాణాలు మరీదిగజారి పోతున్నాయి బాలికల విద్య విషయంఇక చెప్పనక్కరలేదు. దీనికి ఉదాహరణగా మా మెదక్ లోని బాలికల ఉన్నత పాఠశాల పరిస్థితి మనవి చేస్తాను.

ఈ పాఠశాలలో ఉర్దూ, తెలుగు భాషలు రెండింటి ద్వారామాధ్యమంలో విద్యాబోధన జరుగుతుంది. విద్యార్థినులుమొత్తం మూడు వందల ఉన్నారు. ఉపాధ్యాయినులు 28గురు ఉన్నారు. ఇందులో ఒక హిందీ పండితురాలు ఒక తెలుగు పండితురాలు ఒక కాస్మోటీచర్. ఒకగృహ విజ్ఞాన శాస్త్రోపాధ్యాయిని మొత్తం ఉపాధ్యాయినుల్లో ప్రధానోపాధ్యాయినితోపాటు పట్టభద్రు లైనవారు ఐదుగురుమాత్రమే మిగతా వారిలో ముగ్గురు మాత్రం మెట్రిక్ పాసైనవారు. తక్కినవారంతా మిడిల్ స్కూలింగ్ పొందినవారే.

ఈ సంవత్సరం మార్చిలో జరిగిన హెచ్.ఎస్.సి వార్షిక పరీక్షల్లోఈపాఠశాల నుండి ఒక్క విద్యార్థిని కూడా ఉత్తీర్ణురాలు కాలేదు. ఇక ఈపాఠశాలస్థితిఎంత హీనంగా ఉందో ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. ఈ పరిస్థితివల్ల విద్యార్థులు వారి తలిదండ్రులు గ్రామ ప్రజలు ఎంతో ఆందోళన చెందుతున్నారు. ఉపాధ్యాయినుల అసమర్థత ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా విద్యార్థినులు నష్టపోవలసిన పరిస్థితి దాపురించడం అత్యంత శోచనీయం. స్థానిక విద్యా సమితికూడా ఈ విషయంలో శ్రద్ధతీసుకోవడం మరింత విచారకరం.

నేను కొందరు మిత్రులతోకలసి ఈ విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయినితో చర్చించాం. ఆమె పాఠశాల పరిస్థితులను వివరిస్తూ అసలు ఉపాధ్యాయినుల సంఖ్య తక్కువనీ అందులో మా ఆయా పాఠ్యవిషయాలను బోధించగలిగినవారు మరీ తక్కువనీ. ఈస్థితిలో ఉన్నత ప్రమాణాలు పాటించడం మాట అలా ఉంచి. కనీస ప్రమాణాలు కూడా నిలబెట్టడం కూడా సాధ్యం కావడం లేదని చెప్పారు. గత సంవత్సరం జూన్, జూలై మాసాలలో బదిలీఅయిపోయినపాఠశాల యినుల స్థానాలు ఈ సంవత్సరం అవధరి విద్యార్థుల మాసాలపంకు బాగా నేపట్టాయని ఆమె చెప్పారు. ఉపాధ్యాయినుల కొరతవల్ల గణిత శాస్త్రం బహుశాస్త్ర పాఠశాల ఉపాధ్యాయినులను కూడా నిలిపి చదువాలని వారిచేత కొన్ని పాఠాలు చెప్పించామని కూడా ఆమె అన్నారు.

ఇంతవరకూ ఇప్పటికీకూడా విద్యాశాఖాధికారులు ఏ చర్యా తీసుకున్నట్టు లేదు. విద్యార్థులతీవ్రనిరసన సమ్మెలపై కూడా ఇంత నిర్లక్ష్యభావం ప్రదర్శించడం తగ్గ తత్వం కాదు

విద్యాశాఖ జిల్లా పరిషత్తు స్థానిక సంస్థల సమితి ఈ విషయంలో ఇప్పటికైనా శ్రద్ధవహించి ఈసంవత్సరమైనా పాఠశాల పరిస్థితి బాగు పరేదుకు, యోగ్యులు, సమర్థులు లేని ఉపాధ్యాయినులను వెంటనే పంపించాలనీ ఉపాధ్యాయినుల సంఖ్యను కూడా పెంచాలనీ కోరుతున్నాను.

మెదక్ ఎస్. ఆగమయ్య.

* * * *

హోంగార్డులకు సౌకర్యాలు

అర్యా,

రాజధాని నగరంలో కాకావు 2 వేలకు పైగా హోంగార్డులున్నారు. వీరిలో రకరకాల హోదాలు కలవారున్నారు. వారివిరికి పరిపోవుసౌకర్యాలు సమాన్రం లేవనటలో సందేహమేమీ లేదు. ప్రస్తుతం ప్రతిహోదరు పెరేడుకు ఒక్క రూపాయిమాత్రమేయిస్తున్నారు ఈ స్వల్పమైన బత్తా డబ్బులు యూనిఫారంకోసం తయారు చేసుకోవటానికైనా సరిపోవుటలేదు. పైగా మెటల్ పోలీస్; బూట్ పోలీస్ స్వయంగానే కొనుక్కోవాలి

ఆరు మాసాలు గడిచిన ప్రతి హోంగార్డునకు జాలానికి ఒక్కదినం చొప్పున వెలకు 4 పరేడులే యుండును కాబట్టి వెలకు 4 రూపాయలే లభించును. ఈ అతిస్వల్పమైన బత్తా (డబ్బులు) రెండు, మూడు మాసాలు గడచిపోయినను లభించుటలేదు. రాష్ట్ర పోలీసులకు ఇట్లు మాదిరిగా హోంగార్డులందరికీ మెటల్ పోలీస్ బూట్ పోలీస్ ఉచితంగా సరఫరాచేయాలి. నిరుద్యోగులైన హోంగార్డులకు "ట్రాఫిక్" ఉద్యోగాలు ప్రవేశపెట్టవలసినదుకు పోలీసుకమిషనర్ గారికి అభివందనాలు తెలుపుకొంటున్నాము. కాని ప్రతిరోజు ఇచ్చే బత్తా 2 రూపాయలు రెండు, మూడు మాసాలు గడచిపోయినను లభించుటలేదు.

వీని వలన నిరుద్యోగులైన హోంగార్డులకు ఇబ్బందులు కలుగుతున్నవి. మరియు మార్చి నెలలో ప్రథమ చిత్త పరీక్షకు కూర్చున్న కొందరు హోంగార్డులకు పరీక్ష ఫలితాలు 4 మాసాలు గడచిపోయినను ఇంతవరకు వీమియు తెల్సా లేదు. వీని విషయమైకూడ కమిషనర్ గారు తగిన చర్యలు గైకొనగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.

హోంగార్డులు లేకపోవైతే నేమకూడ కుండుటకై ఆర్థికంగాను. వేరే ఇతర అన్నిసౌకర్యాలు కల్పించడం ద్వారాను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేస్తున్నాము"

"కొందరు హోంగార్డులు"

హైదరాబాద్

* * * *

ఆర్.టి.సి. అధికారులకు విజ్ఞప్తి

అర్యా,

మహబూబ్‌నగర్ జిల్లాలో అలంపేట కాలూరు ప్రధాన కేంద్రం ఇక్కడ చాలా కాలంనుండి ఉన్న పాత బస్ స్టాండ్‌ను ఇప్పుడు వెహూ విగ్రహం వద్దకు మార్చారు పాత స్టాండ్‌నుండి కొత్త బస్ స్టాండ్‌కు కనీసం ఒక ఫర్లాంగు దూరం ఉంటుంది. ప్రయాణీకులు యీ బస్ స్టాండ్ వద్ద వేచి ఉంటున్నారు. కొన్ని బస్సులు మాత్రం ఇంకా పాత స్టాండ్ వద్దనే ఆగుతున్నవి. దానివల్ల ప్రయాణీకులకు ఇబ్బంది కలుగుతున్నది అందువల్ల బస్సులన్నీ కూడా కొత్త స్టాండ్ లోనే ఆగేటట్లు చర్యలు గైకొనవలసినదిగా ఆర్.టి.సి. అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

వి. ఎస్. గుప్త

అలంపేట

ముఖ్యమంత్రికి మున్నూరుకాపుయువక మండలి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, జూలై 24

కెమకబడిన తరగతుల కొత్త జాబితాలో మున్నూరు కాపురిగతిని యథాతథంగా ఉంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసూ ముఖ్యమంత్రికి నిన్నటి రోజున మున్నూరు కాపు యువకమండలి తరపున ఒక విజ్ఞాపనపత్రం సమర్పించారు

మున్నూరు కాపుసంఘంలో అధిక సంఖ్యాకులు ఇప్పటికీ అక్షరాలా వెనుకపడి ఉన్నారనీ అభివృద్ధి చెందిన తరగతుల ప్రజలతో పోలిచూస్తే వారు చాలా పేదస్థితిలో ఉన్నారనీ ఈ విజ్ఞాపన పత్రంలో చెప్పారు.

ప్రజావాణి

కాకతీయవైద్యకళాశాల విద్యార్థుల ఇక్కట్లు

అర్యా,

వరంగల్ కాకతీయ వైద్యకళాశాలలో బి ఎస్ సి (ప్రజారోగ్యం) మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సును 1964 సంవత్సరంలో ప్రారంభించారు ఈ సంవత్సరం రెండవ మూడవ సంవత్సరాల కోర్సులు మాత్రమే ఉన్నాయి మొదటి సంవత్సరం కోర్సులో ప్రవేశకోరే విద్యార్థులకు ఇతనూకూ దరఖాస్తు ఫారాలు ఇవ్వడంలేదు. కళాశాలాధికారులను అడిగితే, మాకేమి తెలియదంటున్నారు.

ఈ సంవత్సరం ఏప్రిల్ మాసంలో జరిగిన పరీక్షలో మొదటి రెండవ సంవత్సరాల విద్యార్థులు 11 మంది తప్పిపోయారు సప్లిమెంటరీ పరీక్షకు ఫీజులు ఇంతవరకూ తీసుకోవడంలేదు. పరీక్ష ఫీజులు చెల్లించే తేదీ కూడా గడచిపోయింది అపరాధ రుసుంతో రెట్టింపు ఫీజు కట్టడానికి మాత్రం ఆగస్టు 1వ తేదీ దాకా అవకాశం ఉంది

ఈ పరిస్థితులను, ఇందువల్ల తలెత్తిన మా ఇబ్బందులను గురించి కళాశాల ప్రిన్సిపాల్ కూ. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షునికీ, వైద్య ప్రజారోగ్యశాఖ మంత్రికీ మనవిచేశా. అయినా ఇంతవరకూ మొదటి సంవత్సరం కోర్సులో చేరదలచుకొన్న విద్యార్థులకు దరఖాస్తు ఫారాలు ఇవ్వడంగాని రెండవ మూడవసంవత్సరాల కోర్సులపరీక్షల్లోతప్పిపోయినవిద్యార్థుల నుండి సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజులు తీసుకోవడంగాని ప్రారంభం కాలేదు

విద్యార్థుల కాలం, ధనం, శక్తిసామర్థ్యాలు వ్యర్థమయి పోతున్నా అధికారులు పట్టించుకోకపోవడం న్యాయం కాదు.

కళాశాల ప్రిన్సిపాల్, విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు వైద్య, ప్రజారోగ్యశాఖ మంత్రి ముఖ్యమంత్రి కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి, తక్షణం చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను

అగిత్యాల. జి శివానందం

* * * *

అమెరికన్ నటుడు క్లిఫ్ట్ మృతి

న్యూయార్క్, జూలై 24 (రాయిటర్)

ప్రసిద్ధ నటుడు మాంట్‌గోమరీ క్లిఫ్ట్ నిన్న మరణించారు. ఆయన వయస్సు 45 సంవత్సరాలు.

"ప్రమ్ హియర్ టు ఎటర్నిటీ" చిత్రంలో నటనకు క్లిఫ్ట్ అకాడమీ అవార్డును పొందారు.

నిజామాబాద్ చెరకు ఉత్పత్తిదారుల సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జూలై 25

నిజామ్ చక్కెరఫ్య

'పూర్వవిధానాలు నేటి పరిస్థితికి కారణం కాదు'

పార్లమెంటరీ పార్టీ సమావేశంలో విమర్శకులకు కాలవీయా, మీనన్ సమాధానం

న్యూఢిల్లీ, జూలై 25 (పిటిఐ)

గత పది నాలుగు సంవత్సరాలుగా అమలుజరిపిన విధానాల ఫలితమే నేటి ఆర్థిక ఇబ్బందులకు కారణమని వాదించే వారిని శ్రీ కృష్ణమీనన్, శ్రీ మూలవీయా ఉభయులూ విమర్శించారు.

దేశాభ్యున్నతికి సోషలిజమొక్కటే మార్గమని కూడా వారు ప్రకటించారు. భవిష్యత్తుకు బాటవేసే నిమిత్తం దేశంలోని అన్ని శక్తులను సమీకరించే బాధ్యతకు లభించవలసిన ప్రాధాన్యతను పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో నిన్న ప్రసంగిస్తూ వారు విజ్ఞప్తి చేశారు.

